

మీర్‌పేట్ చెరువు వద్ద వాకర్స్‌తో కలిసి ప్రచారం చేస్తున్న సబితారెడ్డి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

- చేవెళ్లలో కాసానిని గెలిపించండి : సబితారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల్లో చేవెళ్ల నుంచి తమ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని చందచెరువు, మంత్రాలచెరువుల వద్ద ఆమె వాకర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ కాంగ్రెస్ ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారని, మతం పేరుతో ఆ పార్టీ రాజకీయం చేస్తున్నదని ఆమె విమర్శించారు. ఆ రెండు పార్టీలకు ఓటేస్తే వృథాయేనని, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, పార్టీ మీర్‌పేట్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేసే పనులతోనే ఎంఐఎంకు గుర్తింపు

- హైదరాబాద్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ



ఆజంపురలో ఎన్నికల ప్రచారంలో అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): మా పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం చేసే పనులు, ఎంఐఎంకు గుర్తింపునిస్తుందని, దాన్ని చూసి ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని హైదరాబాద్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం ఆజంపుర డివిజన్‌లోని ఫర్హత్‌నగర్, ఉస్మాన్‌పుర, కట్టేలగూడ, ఆజంపుర చమన్, ఆజంపుర క్వార్టర్స్, కాలాడేర ప్రాంతాల్లో ఆయన మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఈసారి కూడా ఎంఐఎంకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అంతకు ముందు ఆయన ఓల్డ్‌మలక్‌పేటలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎంఐఎంకు ఓటు వేసి మరింత భారీ మెజార్టీతో తనను గెలిపించి తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆజంపుర, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ల ఎంఐఎం అధ్యక్షులు షేక్ మోహియుద్దీన్ అబ్రార్, సైఫుద్దీన్ షఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ పాలన వల్లే పేదరికం తగ్గింది: సురేందర్‌రెడ్డి

సైదాబాద్ ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): దేశంలో పదేళ్లలో మోదీ పాలన వల్లే పేదరికం తగ్గిందని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్ చింతల్‌బస్తీలో కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి హాజరయ్యారు. పాత బస్తీలో దశాబ్దాలుగా తిష్టవేసిన మజ్లిస్ పార్టీ ఈ ప్రాంత అభివృద్ధికి మోకాలడ్డుతుందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి వీరేందర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, నాయకులు మోహనకృష్ణ, ప్రశాంత్, వినోద్, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌లోని వివిధ కాలనీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ అధ్యక్షుడు సాధు శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కుంట్లూర్ వెంకటేశ్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పర్వతి బాల్‌రెడ్డి, రాంరెడ్డి, బాబుగౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

చంపాపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని క్రాంతినగర్‌కాలనీలో కాలనీ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. హిందూధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వేంకటేశ్వరస్వామి దేవస్థాన ట్రస్ట్ చైర్మన్ కుమ్మెర సత్యనారాయణ, కార్యదర్శి ఎండ్లవెట్ల ఆనంద్, వైస్ చైర్మన్లు సత్య నరేందర్‌రెడ్డి, దేవరశెట్టి జనార్దన్ పటేల్, కోశాధికారిగా సిరందాస్ శ్రీనివాస్, కార్యనిర్వహణ కార్యదర్శిగా దివాకర్, కాలనీ ప్రతినిధులు బలరాంరెడ్డి, మల్లారెడ్డి, కుమారస్వామి, గోపి, మిర్యాల అంజయ్య, మోజీలాల్, మోహన్ పాల్గొన్నారు.

హస్తినాపురం సెంట్రల్ కాలనీ కార్యవర్గం ఎన్నిక

చంపాపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ సెంట్రల్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎస్.సోమేశ్వర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీలోని మేజర్ పద్మపాణీ ఆచార్య కమ్యూనిటీహాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా ఎస్.సోమేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా బి.భూపాల్‌రెడ్డి, కె.సూరిబాబు, ఎస్.లింగయ్య, కార్యదర్శిగా ఏ.వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎస్.నాగయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామకృష్ణారావు, కోశాధికారిగా ఎల్.నరేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా రామకృష్ణారావు, సత్యమూర్తి, సునిల్‌రాజు, అంజిరెడ్డి, అశోక్, సమీఉల్లా, చంద్రారెడ్డి, శ్రీనివాసగుప్తాను ఎన్నుకున్నారు.



గ్రీన్‌హిల్స్ కాలనీలో ప్రచారంలో పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి



బాలాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పారిజాతారెడ్డి తదితరులు

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

ఎల్బీనగర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని డాక్టర్స్‌కాలనీ, జేబీకాలనీ, డాక్టర్స్‌కాలనీ సౌత్‌లలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, పారుపల్లి దయాకర్‌రెడ్డి, బేర బాలకిషన్, ఆకుల అరవింద్‌కుమార్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకుడు ధన్‌రాజ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, రామ్మూర్తి, సుదర్శన్‌ముదిరాజ్, నయీమ్, ఇమ్రాన్, మహమ్మద్‌అలీ, అరుణ, నాగమణి, లోడి నరసింహగౌడ్, కొయ్యడ జనార్దన్, జంగారెడ్డి, గంగం కిషోర్, సంతోష్, కర్నాటి శ్రీనివాసులు, కరీం పాల్గొన్నారు.

కాంగ్రెస్ హస్తం ప్రజల నేస్తం : భాస్కర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని కోరుకునేదని పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గ్రీన్‌హిల్స్‌కాలనీలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగే: పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పూర్తిగా ప్రతికూల ఫలితాలే రానున్నాయని, ఎన్నికల తర్వాత ఆ పార్టీ కనుమరుగు కాక తప్పదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం బాలాపూర్, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌లోని పలు డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆమె పర్యటించి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిజాతారెడ్డి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ దోస్తీ కట్టాయని, ఆ రెండు పార్టీలూ ఒకే తోవలో నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థినే గెలిపించుకోవాలని, ఈ దృష్ట్యా రంజిత్‌రెడ్డికి ఓటేసి మంచి మెజారిటీ అందించాలని ఆమె ఓటర్లను కోరారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సమరసింహారెడ్డి, బాల్‌నింగని జంగయ్య, నీరుడి శ్రీరాములు, నారాయణగౌడ్, పరమేశ్, మల్లయ్య, గిరిముదిరాజ్ పాల్గొన్నారు.



మియాపూర్ కల్వరిటెంపులో ప్రార్థనల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డి



రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ డాక్టర్స్‌కాలనీలో ఓటర్లను కలిసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, బేర బాలకిషన్, ఆకుల అరవింద్ తదితరులు

కల్వరిటెంపుల్‌లో ప్రార్థనల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు

మియాపూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ కల్వరిటెంపుల్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డి, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి నియోజకవర్గాల ఇన్‌చార్జీలు జగదీశ్వర్‌గౌడ్, బండి రమేష్ బ్రదర్ డాక్టర్ పి.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు.

జల సంరక్షణపై ఒక్క రోజు శిక్షణ

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): కుంట్లూర్‌లోని గాంధీయన్ కళాశాలలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జల సంరక్షణపై జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి, భూగర్భ జలవిభాగం సహాయ సంచాలకులు జాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుళ అంతస్తుల్లో నీటి వినియోగం వసతులు, ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి నిర్వహణ పద్ధతుల గురించి వివరించారు. జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్‌రెడ్డి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది, సామాజికవేత్త కడియం రమేష్, సురేందర్, చైతన్యరెడ్డి, సుభాష్‌చంద్ర పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న గాయకుడు శ్రీకృష్ణ

ఎల్బీనగర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ఆర్‌కేపురంలోని కుర్తాళం పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారిని సినీ నేపథ్య గాయకుడు శ్రీకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సువర్ణలత, విఠల్‌శర్మ, సాయికుమార్‌శర్మ, అరుణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శిగా రామారావు

సైదాబాద్ ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శిగా సైదాబాద్‌కు చెందిన టి. రామారావు నియమితులయ్యారు. డీసీసీ అధ్యక్షుడు వలీ ఉల్లా సమీర్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ తప్పక గుర్తిస్తుందని అన్నారు. నగరంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని వెల్లడించారు.

ప్రమాదాలకు నిలయంగా ఉమర్‌ఖాన్‌గూడ-సంఘీ టెంపుల్ రోడ్డు

- నివారణ చర్యలు తీసుకోవడంలో ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ శివారులోని ఉమర్‌ఖాన్‌గూడ-సంఘీ టెంపుల్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని, నివారణ చర్యలు తీసుకోవడంలో ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక కౌన్సిలర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ కడారి శ్రీలతఅనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమర్‌ఖాన్‌గూడ, సంఘీ టెంపుల్ రోడ్డులో అనేక ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఆ రోడ్డులోని మలుపుల వద్ద ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బండారు వెంకటేశ్, నల్ల మల్లారెడ్డి, తుల సుధాకర్‌గౌడ్, దానయ్య, బాల్‌రెడ్డి, శివగౌడ్, శ్రీహరి, వెంకటేశ్, రాము, దీక్షిత్, పృథ్వితేజా, యోజిత్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ శ్రేణులతో కలసి ర్యాలీగా వెళ్తున్న మధుయాష్కీగౌడ్, ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి

రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలుస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

వనస్థలిపురం, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఇరువై సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు.

పదేళ్ల దుర్మార్గ పాలనను అంతమొందించిన సీఎం రేవంత్‌రెడ్డి: మధుయాష్కీగౌడ్

ఎల్బీనగర్ అభివృద్ధి చెందాలంటే మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పిలుపునిచ్చారు. ప్రజాపాలనను తీసుకవచ్చి, మార్పు తీసుకవచ్చిన ప్రజానాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్, హరీష్‌రావులకు ఇక్కడికి వచ్చిన వేలాదిమంది కాంగ్రెస్ శ్రేణులు బట్టలూడిదీసి తరిమికొడ్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి: సునీతామహేందర్‌రెడ్డి

ఇరువై ఏళ్లుగా జెడ్పీ చైర్మన్‌గా సుదీర్ఘ అనుభవం ఉన్న తనను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే ఎల్బీనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. పార్టీ శ్రేణులు గడపగడపకు తిరిగి తన విజయానికి కృషి చేయాలని ఆమె కోరారు.

ప్రజలందరి అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం చర్యలు

- బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

కొత్తపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పీఎం మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తన విజయానికి సహకరించాలని మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గుజరాతీ సమాజ్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రాత్రి ఆయన నాగోల్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలో గుజరాతీ సమాజ్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, దేశ సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సమావేశంలో నాగోల్ గుజరాతీ సమాజ్ అధ్యక్షులు నరేందర్ పటేల్, ప్రతినిధులు మావ్‌జీ పటేల్, దినేష్‌పటేల్, బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల సురేందర్‌యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన నాగోల్ నాయకులు

కొత్తపేట : పలువురు నాగోల్ నాయకులు బీజేపీలో చేరారు. ఆదివారం నాగోల్ శుభం ఫంక్షన్ హాల్ ఆవరణలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పంగా శ్యాంకుమార్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. అదేవిధంగా బీజేపీలో ఇటీవల చేరిన సీనియర్ నాయకుడు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి సమక్షంలో 20 మంది స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల సురేందర్‌యాదవ్, బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌ను గెలిపించండి

కొత్తపేట : బీజేపీకి ఓటు వేయండి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన నాగోల్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూత్ నెం.92 పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్నికల హామీల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటు కమలం గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దశరథ్ సాగర్, డివిజన్ అధ్యక్షులు బద్దం బాలకృష్ణగౌడ్, డప్పురాజు, నాయకులు సుర్వి ప్రభాకర్‌గౌడ్, రాధిక, ప్రీతిపటేల్, కన్నయాదవ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుడికి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

కర్మన్‌ఘాట్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారం

చంపాపేట : చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్, శుభోదయకాలనీలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ ఇం టింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలంపువ్వు గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. దేశ ప్రధానిగా మూడవసారి మోదీ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, దశరథ్‌గౌడ్, రమేష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, మల్లేష్, దేవరాజ్ పాల్గొన్నారు.

ఈటలను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

హయత్‌నగర్: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ఏరియాలోని కొలన్ శివారెడ్డికాలనీ, టీ.నగర్‌కాలనీలలో ఆదివారం ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమునతో కలిసి మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీలలో ఇంటింటికి తిరిగి బీజేపీ అభ్యర్థి ఈటలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనే పట్టుదలతో ఉన్న ఈటలను గెలిపించాలని కోరారు. సమాజంపై పూర్తి అవగాహన కలిగిన తెలంగాణ ఉద్యమకారుడు రాజేందర్‌ను గెలిపిస్తేనే మల్కాజిగిరి అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

చంపాపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): కారుగుర్తుకు ఓట్లేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఓటర్లను కోరారు. చంపాపేట డివిజన్‌లోని మానసగార్డెన్ మీదుగా హరిజనబస్తీ, మాహంకాళమ్మతోట బస్తీలో ఆదివారం రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, అంజిరెడ్డి, సదానందరెడ్డి, ముద్ద కళ్యాణ్, సతీష్‌గౌడ్, కట్టా వెంకటేశ్ పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో గెలిచేది రాగిడి లక్ష్మారెడ్డినే

ఓల్డుబోయినపల్లి: ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తన ధీమాను వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డికి గెలుపును ఆకాంక్షిస్తూ గంగపుత్ర కాలనీలో ఉన్న మహంకాళీ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని పలు బస్తీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, ఎజాజ్, ఇర్ఫాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొంపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

పేట్‌బషీరాబాద్ : కొంపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందిందని కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మున్సిపల్ పరిధిలోని అశ్విని కాలనీ, న్యూజువీడు కాలనీల్లో ఆయన నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, విజయ్, సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

షాపూర్‌నగర్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సూరారం కట్టమైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈర్యాలీలో ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలిపించుకోవాలి

- మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు వింజమూరి శ్రవణ్‌కుమార్, సంతోష్‌రెడ్డిలు వారి మిత్రబృందం మధుయాష్కీగౌడ్, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాలంటే రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మధుయాష్కీ

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

దిల్‌సుఖ్‌నగర్ : ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఐక్యమత్యంతో పనిచేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం పోరాటం చేయాలని టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పిలుపునిచ్చారు. గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల వేణుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. తెలంగాణ రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎన్వీ కృష్ణప్రసాద్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, గడ్డిఅన్నారం మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేశ్‌యాదవ్, కె.శశిధర్‌రెడ్డి, లింగాల నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి యాక్టర్.. ఎంఐఎం అభ్యర్థి మాస్టర్

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌యాదవ్

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టేందుకు హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత ప్రచారంలో వింత వింత విన్యాసాలతో యాక్టర్‌గా మారింది. ఇక ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆయా పార్టీలకు చేరువ కావడంలో మాస్టర్‌గా మారారని హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ముసారాంబాగ్‌లోని రజక సంఘం భవనంలో బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఎంపీ స్థానాన్ని 40 ఏళ్లుగా ఎంఐఎం విజయం సాధించినప్పటికి ఇంతవరకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా పాతబస్తీగా, వెనుకబడిన ప్రాంతంగా మార్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న కౌన్సిలర్ హరిశంకర్ తదితరులు

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్ హరిశంకర్

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ 22వ వార్డు కౌన్సిలర్ చెవుల హరిశంకర్ సుమారు 70మంది అనుచరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌన్సిలర్‌కు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ కౌన్సిలర్ రేణుక

పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షులు, 5వ వార్డు మాజీ కౌన్సిలర్ చెరుకూరి రేణుకజగన్ బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. అంబేడ్కర్‌నగర్, మైత్రీసిరిపురం, భువనేశ్వర్‌నగర్, సత్యనగర్, హరితహారం కాలనీకి చెందిన సుమారు 150మందితో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు రేణుకజగన్ తెలిపారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు అనురాధసురేష్, రాజేందర్‌ముదిరాజ్, జయశ్రీరాజు, సిద్దంకి కృష్ణారెడ్డి, అనుపమా సుప్రసేనారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కలీం, డైరెక్టర్ గంట శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు పరమేశ్వరీసంజీవ పాల్గొన్నారు.